# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 153 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 02 మే 2026 | పేజీలు : 4




ఇది కార్మిక వ్యతిరేక
## ప్రభుత్వం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

3



జూన్ 2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల
# సమస్యకు పరిష్కారం

- న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్ల స్థలాలు
- ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే అందరికీ స్థలాలు
- ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సీఎం రేవంత్ అంగీకారం
- జర్నలిస్ట్ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

4

కార్మికుల సంక్షేమమే
# ప్రభుత్వ లక్ష్యం
కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, మన చౌరాస్తా :** కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు 2026 ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి ఆరంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ప్రతి కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఓ కుమారస్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహా రావు, ఏబీసీడీఓ రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.


wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

## జూన 2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల

# సమస్యకు పరిష్కారం

- న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్ల స్థలాలు
- ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే అందరికీ స్థలాలు
- ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సీఎం రేవంత్ అంగీకారం
- జర్నలిస్ట్ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, మన చౌరాస్తా :** అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ, చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్స్ హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్స్ , తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రి సమావేశం నిర్వహించారు.హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, అందులో సభ్యుల సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రిగారు సొసైటీ సభ్యులు అడిగి తెలుసు కున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మూడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాల కు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఇప్పుడు కూడా ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని గుర్తు చేశారు. జర్నలిస్ట్ ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పథంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్ తో పాటే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్థలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు మంత్రిని కోరారు. సమావేశంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

- సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది
- 120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు
- కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ సర్కార్
- బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కార్మిక సంక్షేమాన్ని అమలు చేశాం
- మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే..
- మేడు ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మన చౌరాస్తా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆరఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్థత వల్ల ఎసఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ' తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల మీద రూ.993 పెంచిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచడం మోదీకి అలవాటేనని అన్నారు. ఒక్క సిలిండర్ మీద దాదాపు రూ.1000 పెంచి సామాన్యులకు, హోటళ్లలో పని చేసే కార్మికులకు మోదీ మేడే కానుక ఇచ్చాడని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో నిన్నటి వరకు ఒక సిలిండర్ ధర రూ. 2,321 ల నుంచి రూ.3,315 పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటళ్లు, మెస్‌ల మీద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.



## జనగామ బస్టాండ్‌లో ప్రమాదం..

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ బస్టాండ్లో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగింది. హైదరాబాద్ బాలాజీనగర్ కి చెందిన శివరాత్రి ఇందిరా (38) జనగామకు ఫంక్షన్‌కు వచ్చి తిరుగు ప్రయాణం బస్సులో వెళ్తుండగా జనగామ బస్టాండ్ లో రద్దీ ఎక్కువగా ఉంది అని బస్సు దిగిపోతుండగా, వెనుక టైరు ఆమె కాళ్ల మీద నుంచి వెళ్లగా నుజ్జునుజు అయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా జనగామ 108 సిబ్బంది ఈఎంటి పుట్ట సతీష్ కుమార్, పైలెట్ అనిల్ కుమార్, ప్రథమ చికిత్స అందించి జనగామ జిజిహెచ్ కు తరలించారు.





## సీపీఐ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** ఘనపూర్ మున్సిపాల్టీ పరిధిలో సీపీఐ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాల్టీ పరిధిలోని ఘనపూర్, చాగల్లు, శివునిపల్లి గ్రామాలలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎండీ యూనుస్, మండల కార్యదర్శి సముద్రాల రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక, శ్రామికుల హక్కుల దినం కార్మికుల నెత్తుటి రక్తంతో సాధించినటువంటి రోజు మేడే. రోజు 16 గంటలు పనిచేస్తున్నటువంటి నాటి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి ఎనిమిది గంటల పని కల్పించినటువంటి గొప్ప రోజు మేడే ఈ పవిత్రమైన మే డే సందర్భంగా శ్రామిక కార్మిక కర్షక వర్గాలు మరింతగా పోరాడి మరిన్నిహక్కుల సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జీడీ ఆశీర్వాదం, ఎండీ రహ్మతుల్లాహ్, తోట రమేష్, బూర్ల యాదగిరి, మహంకాళి నాగరాజు, పొన్న సాయిలు, హమాలీ యూనియన్ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి బుద్ధుని బోధనలు అవసరం

**జనగామ, మన చౌరాస్తా :**

గౌతమ బుద్ధుడు చూపిన శాంతి, అహింస, సమానత్వ మార్గాలు మానవాళి అభివృద్ధికి మూలస్తంభాలని పలువురు సామాజిక వేత్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం 'కవులు కళాకారుల ఐక్యవేదిక' భాగస్వామ్య సంస్థ అయిన 'అభినందన కల్చరల్ సొసైటీ' ఆధ్వర్యంలో జనగామ బతుకమ్మ కుంటలోని బుద్ధ విగ్రహం వద్ద బుద్ధ జయంతిని ఘనంగా నిర్వహించారు. సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అయిలా సోమనర్సింహాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రీతిదయాళ్, టిజిఒ జనగామ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవుడు తన బాధల నుండి విముక్తి పొంది, సరైన జీవన విధానాన్ని అలవర్చుకోవడానికి బుద్ధుడు సూచించిన అష్టాంగ మార్గాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. లోకం దుఃఖమయమని, కోరికలే దుఃఖానికి కారణమని, వాటిని జయించడం ద్వారానే ప్రశాంతత లభిస్తుందని వివరించారు. అహింసను పాటించాలని, దొంగతనం, అసత్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బుద్ధుడు ప్రబోధించినట్లు గుర్తు చేశారు. కులమత వివక్ష లేని సమానత్వమే బుద్ధుని ప్రధాన సందేశమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి.వై.గిరి ఫౌండేషన్ జి. కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, జె.ఎస్.కె. మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో చిలుమోజు సాయికిరణ్, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాగల్ల ఉపేందర్, ఆర్.ఎస్.ఆర్. ఫౌండేషన్ రంగరాజు ప్రసాద్, వ్యాఖ్యాత డాక్టర్ వేముల సదానందం, కృష్ణమూర్తి, దిగోజు శ్రీలక్ష్మి, తేజస్విని పాల్గొన్నారు.




# ఘనంగా డీసీసీ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయ్యూబ్ జన్మదిన వేడుకలు గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రధాన ద్వారం వద్ద 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య సీనియర్ నాయకులు అడుప మహేష్, మాజీ యూత్ అధ్యక్షులు కుంభం శివ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఈ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తల మధ్య అయ్యూబ్ జన్మదిన కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సేవా కార్యక్రమంలో భాగంగా మార్కెట్ పరిసరాల్లో ఉన్న సుమారు వంద మంది కార్మికులకు, నిరుపేదలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య మాట్లాడుతూ జిల్లాలో పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మహమ్మద్ అయ్యూబ్ నాయకత్వం అందరికీ స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, చిలువేరు శ్రీనివాస్, ఈర్ల రాజేందర్, పస్తం శంకర్, సౌరం చిన్నయ్య, పులిచేరి రాధాకృష్ణ, సౌరం సుభాష్, కొగిల సుధాకర్, సౌరం అభిలాష్, బండ్ల సురేందర్, కడెం కుమార్, త్రికోవేల శ్రీను, పూరాణం రవి, తూర్పాటి సారంగపాణి, సత్యం, లాదెళ్ల బిక్షపతి, చిలువేరు ఐలయ్య, కుమార్, సారంగపాణి, సౌరం ప్రభాకర్, అబిషేకం, మాణిక్యం, బొల్లం రవి యూత్ నాయకులు కన్ని, కస్తూరి భరత్, గంధం సారంగపాణి, బాస్కుల కృప, చిలువేరు అరవింద్, నరేష్, మహిళా నాయకులు షేక్ సైజాజి, ఎలేంద్ర, శోభా తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మే డే వేడుకలు

జనగామ, మన చౌరాస్తా : చికాగో మృతవీరుల స్ఫూర్తితో పని గంటల పెంపునకు వ్యతిరేకంగా, ఉద్యోగ భద్రత , సమాన పనికి సమాన వేతనం కొరకు పోరాటం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, వెంకటేష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఎస్‌యూటీఎఫ్ పతాకాన్ని సీనియర్ ఉపాధ్యాయులు ఉప్పలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ జరుగుతున్న సమయంలో కార్మికులు సాధించుకున్న హక్కులు కాలరాయబడుతున్నాయని, 8 గంటల పనిదినం స్థానంలో 10 ,12 గంటలు కూడా పనిచేయించుకునే పరిస్థితులు వచ్చాయని , మనుష్యులను మరయంత్రాల్లా చూడడం కార్పొరేట్ శక్తుల పన్నాగమని, హక్కులు రక్షించబడాలి అంటే పోరాటాలే మార్గమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎప్ ఎఫ్డబ్ల్యూఎఫ్ స్టేట్ డైరెక్టర్ ఆకుల శ్రీనివాస రావు, మండలాల బాధ్యులు శ్రీనివాస్, కనకయ్య, అగయ్య, ఉప్పలయ్య, రవీందర్, నాగరాజు, వీర్యా నాయక్, నర్సింహులు, రంగు రాజమల్లు, సీనియర్ నాయకులు శ్రీనివాస రెడ్డి, కన్నా సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో
# ముందుకు సాగాలి

**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదువుతూ, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలని 13వ వార్డు కౌన్సిలర్ సువార్త అన్నారు. SSC ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల అభినందన సమావేశం పీఎంశ్రీ ZPHS ధర్మకంచలో ప్రదానోపాధ్యాయులు కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సువార్త మాట్లాడుతూ టెన్త్ ఫలితాలలో 557 మార్కులు సాధించిన సంయుక్తతో పాటు 500 పైగా ఆరుగురు విద్యార్థులు సాధించడం గొప్ప విషయమని, ఇప్పుడే అసలైన పరీక్ష మొదలౌతుందని, ప్రణాళిక ప్రకారం చదువుతూ, చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. పాఠశాల హెచ్ఎం కనకయ్య మాట్లాడుతూ ఈ ఫలితాలు మరింత భాధ్యతను పెంచుతాయని, ప్రతి SSC విద్యార్థి పాఠశాలకు ప్రచార కర్తలుగా వ్యవహరించి పాఠశాల నమోదును పెంచాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మంచి మార్కులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పాఠశాల తరపున సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ యాస్మిన్ బీ, ఉపాధ్యాయులు అనిత, శ్రీనివాసులు, చంద్రశేఖర్ రావు, చంద్రకళ, లింగం, రత్నాకర్, నిర్మల, ఆంజనేయులు, ఉమాదేవి, సృజన తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు గుర్తింపు కార్డులు



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా మాతా శిశు సంరక్షణ కేంద్రం (MCH హాస్పిటల్)లో పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ (NHM) కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఏఐటీయూసీ (AITUC) అనుబంధ ఎన్ హెచ్ ఎం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు సి.హెచ్ రాజిరెడ్డి మార్గదర్శకత్వంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. గణేష్ చేతుల మీదుగా ఉద్యోగులకు ఈ ఐడెంటిటీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ఉద్యోగుల గుర్తింపు, భద్రతలో ఈ కార్డులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, జిల్లా ఉద్యోగులు సునీత, పాకాల మల్లేశం, రాధా తో పాటు మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని పేషెంట్ కేర్ సపోర్టింగ్ స్టాఫ్, సెక్యూరిటీ గార్డులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ‘గ్రామాభివృద్ధికి సహకరించాలి’

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలతో పాటు దాతలు కూడా తోడ్పాటు అందించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచి అల్వాల నర్సింగరావు అన్నారు. బచ్చన్నపేట గ్రామపంచాయతీకి 15 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్ ను గ్రామానికి చెందిన శేషత్వం అనసూయ జ్ఞాపకార్థం దాత విశ్రాంత ఉపాధ్యాయులు శేషత్వం ఆంజనేయులు వితరణగా అందించారు. వాటర్ ప్యూరిఫైయర్ ను దాత ఆంజనేయులు తో కలిసి సర్పంచి నర్సింగరావు శుక్రవారం ప్రారంభించి మాట్లాడుతూ బచ్చన్నపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి గ్రామానికి చెందిన ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారంతా తోడ్పాటునందించాలని కోరారు. గ్రామపంచాయతీలో సిబ్బందితో పాటు పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు కూడా ఇకనుంచి శుద్ధమైన తాగునీరు అంద నుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.




## ది ప్యారడైజ్ నుంచి

# మరో పాట ...

'ది ప్యారడైజ' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు నాని. ఆయన నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్నారు. సుధాకర్ చెరుకూరి నిర్మాత. కయాదు లోహర్ కథానాయిక. మోహన్‌బాబు, రాఘవ్ జుయల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి బయటకొచ్చిన ఆయా షేర్. పాటకి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇందులోని రెండో గీతాన్ని విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. మే రెండో వారంలో దీన్ని బయటకు వదలనున్నారని.. ఇదో ప్రేమ గీతంగా ఉండనుందని సమాచారం. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ సినిమాని ఆగస్టు 21న థియేటర్లలోకి తీసుకు రానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. దీనికి తగ్గట్లుగానే మే చివరి నాటికి చిత్రీకరణ పూర్తి చేయాలన్న లక్ష్యంతో చిత్ర బృందం షూటింగ్‌ను పరుగులు పెట్టిస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**